క్లుప్తంగా

భూసార పరీక్షలపై రైతులకు శిక్షణ



మాట్లాడుతున్న ఆత్మ పీడీ మద్దిలేటి

పెద్దపప్పూరు: స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం ఆత్మ–డీఆర్‌సీ అనంతపురం వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షా ఫలితాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పీడీ మద్దిలేటి మాట్లాడారు. భూసార పరీక్షా విధానం, వాటి ప్రయోజనాలను వివరించారు. రసాయన ఎరువులు అధికంగా వాడటంతో భూమిలో సారం తగ్గిపోతుందన్నారు. సేంద్రీయ ఎరువులను ఎక్కువగా వాడాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ చెంగల రాయుడు, ఏఓ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయండి

గుంతకల్లుటౌన్: ఫిట్‌నెస్ లేని, కాలం చెల్లిన బస్సులను స్కూల్ బస్సులను సీజ్ చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబును ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. గురువారం ఎంవీఐను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, పట్టణ కార్యదర్శి వెంకట్ తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ బస్సులన్నింటినీ తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు చందూ, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గేట్స్‌లో 72 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన గేట్స్ విద్యార్థులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థులు 72 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హెచ్‌సీఎల్ ప్రతినిధులు గురువారం గేట్స్‌లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన 72 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన ఒక్కొక్కరికి రూ. 2.2 లక్షల వార్షిక వేతనం లభించనుంది. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కాలేజీ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వీకే వాణి, సీఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్ మెంట్ ఆఫీసర్ తన్వీర్ అభినందించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం 1వ వార్డు చెట్నేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వారు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ చేశారు. కౌన్సిలర్ గద్దల రూతమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాళ్యంలో పశువైద్యశిబిరం

పామిడి: పాళ్యం గ్రామంలో గురువారం ఎద్దులపల్లి ప్రభుత్వ పశువైద్యాధికారి సాయి సుప్రజ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుశాఖ ఏడీ డాక్టర్ భారతి, డాక్టర్ ఉషాకిరణ్ 45 పశువులకు గర్భకోశ చికిత్సలు, 21 పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఎం ప్రకాష్, గోపాలమిత్ర అశ్వర్థ పాల్గొన్నారు.

జ్వాలాతోరణం కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: కార్తీక మాసోత్సవాల సందర్భంగా ఈనెల 26న స్థానిక బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే జ్వాలాతోరణం కరపత్రాలను గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరుకావాలని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

జగనన్నతోనే రాష్ట్రానికి భవిష్యత్తు



యల్లనూరు మండలం గొడ్డుమర్రిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, సర్పంచు నాగరాజు



గుంతకల్లులోని 23వ వార్డు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవానీ, వీసీ మైమూన్



తాడిపత్రి మండలం గన్నెవారిపల్లికాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పామిడమ్మ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం.లిఖిత



పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురంలో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



నార్పలలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం గుంతకల్లులోని 20,23 వార్డులు, గుత్తి 14, 21,22వ వార్డులు, యల్లనూరు మండలం గొడ్డుమర్రి, పుట్లూరు, యాడికి మండలం చందన, గుత్తి మండలం తురకపల్లి, పామిడి, గార్లదిన్నె, పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం, తాడిపత్రి మండలం గన్నెవారిపల్లికాలనీ పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లి, శింగనమల మండలం రాచేపల్లి, నార్పలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సచివాలయాల్లో సంక్షేమబోర్డులను ఆవిష్కరించారు. ఆయా గ్రామాలు, వార్డుల్లో నాయకులు వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడంతోపాటు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. –సాక్షి నెట్‌వర్క్

సీఎం వైఎస్ జగన్‌తోనే సామాజిక సాధికారత



చెట్నేపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

• ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుత్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతను చేతల్లో చూపించారని ఎమ్మెల్యే వై. వెంకటరామరామిరెడ్డి అన్నారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు (చెట్నేపల్లి), 2వ వార్డు(గుత్తి ఆర్ ఎస్)ల పరిధిలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఎమ్మెల్యే, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, పట్టణ కన్వీనర్ పీరా, వైస్ చైర్‌పర్సన్లు పద్మలత రెడ్డి, వరలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు గద్దల రూతమ్మ, అరవింద్ బాబు, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భీమలింగ , సీవీ రంగారెడ్డి, రామసుబ్బారెడ్డి, కెఎం రంగనాయకులు, జిల్లా మైనార్టీ నాయకులు జీఎం బాషా, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి తదితరులతో కలిసి వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. పలువురు పేద కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, గద్దల నాగేంద్ర, జగదీష్, వీరాంజనేయులు, వెంకటేష్, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు కోట వెంకటేష్ ,హరినాథ్‌రెడ్డి తాజ్, మురళి ఆచారి, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు నజీర్, వాల్మీకి శివ, వరదరాజులు, ఫరూక్, కేవీ రమణ, నరేష్,వెల్డింగ్ రవూఫ్, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

నేడు శింగనమల చెరువులో తెప్పోత్సవం



మత్స్యకారులు సిద్ధం చేసిన తెప్ప

శింగనమల: జిల్లాలోని అతి పెద్ద చెరువైన శింగనమల రంగరాయుల చెరువులో శుక్రవారం తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకోసం మత్స్యకారులు తెప్పను సిద్ధం చేశారు. గతంలో చెరువులో నీరుండేది కాదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగేళ్లుగా చెరువు నీటితో కలకలలాడుతోంది. దీనితో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఏటా తెప్పోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామంలోని సీతరామ స్వామి ఆలయం నుంచి సీతరాములు, గొల్లకొండ వేంకటరమణస్వామి, ఆంజనేయ స్వామి, వాసవీ మాత ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకొస్తారు. సాయంత్రం 4 గంట నుంచి రాత్రి 8 గంటల వరకూ తెప్పోత్సవం నిర్వహిస్తారు. తెప్ప చెరువు బయటకు వచ్చిన తర్వాత పూజలు నిర్వహించి, గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తారు.

ఘనంగా సత్యసాయి బాబా జయంతి వేడుకలు



సాధువులకు పంచెలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో గురువారం సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను సేవా సమితి సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. సాధువులకు పంచెలు, టవాళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు ఎంవీరమణ, సభ్యులు సత్యనారాయణ రెడ్డి, జిన్నా, భాస్కర్, దుర్గం రాజేంద్ర, దుర్గం కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: రామరాజుపల్లిలో గురువారం గ్రామస్తులు సత్యసాయిబాబా 98వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, భక్తితో పూజించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తుల అన్నదానం నిర్వహించారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని సత్యసాయిబాబా మందిరంలో భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పల్లకీపై స్వామి చిత్రపటాన్ని ఊరేగించారు. రాత్రి సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దవడుగూరు: కాశేపల్లి గ్రామంలో గురువారం సత్యసాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి చిత్రపటానికి పూజలు చేపట్టారు.

పోలీసులను బెదిరించేందుకు మహిళ ఆత్మహత్యాయత్నం?

తాడిపత్రి అర్బన్: పోలీసులను బెదిరించేందుకు ఓ మహిళ ఆత్మహత్యా డ్రామాకు తెరలేపిన ఘటన గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. సీఐ హమీద్‌ఖాన్ వివరాల మేరకు. పట్టణానికి చెందిన సుకన్య, నరసింహులు అనే దంపతులు సమీప బంధువైన విశ్వనాథ శంకర్‌కు ఐదేళ్ల క్రితం రూ.2.4 లక్షలు వడ్డీకి ఇచ్చారు. దీంతో తన డబ్బు తిరిగి ఇవ్వాలని సుకన్య పలుమార్లు శంకర్‌ను అడిగింది. నాలుగేళ్లపాటు వడ్డీ చెల్లించానని, ఇక వడ్డీ చెల్లించలేను అసలు మాత్రమే ఇస్తానని చెప్పాడు. రెండు రోజుల క్రితం తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ కనిపించకపోవడంతో విశ్వనాథ శంకర్ అర్బన్ పోలీసులను ఆశ్రయించాడు. ఘటనపై సుకన్య దంపతులను పోలీసులు విచారించగా బైక్ తీసుకెళ్లినట్లు అంగీకరించారు. తర్వాత మాటమార్చడంతో సీఐ గురువారం రాత్రి స్టేషన్‌కు పిలిపించారు. సుకన్య తన భర్తను వదిలిపెట్టకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ విషద్రావకం తాగింది. ఆమె సన్నిహితులు తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సుకన్యకు ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పినట్లు సీఐ పేర్కొన్నారు.

రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భోగతి నారాయణరెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి రఘునాథరెడ్డి

యల్లనూరు: వెన్నపూసపల్లిలో సిరి అగ్రిటెక్ రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రాన్ని జిల్లా ఉద్యాన అధికారి రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ భోగతినారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ యల్లనూరు, పాతపల్లి, వెన్నపూసపల్లి రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు నిర్మించామన్నారు. సేకరణ కేంద్రాల్లో సిరి అగ్రోటెక్ సభ్యులు పంటల ప్యాకింగ్, గ్రేడింగ్, ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, ఉద్యాన శాఖ ఏడీ నరసింహరావు, ఫజులున్నీసాబేగం, హెచ్‌ఓ ఉమాదేవి, సిరి అగ్రోటెక్ చైర్మన్ హరిశ్చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ తిరుపాల్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్ర జయప్రదం చేయండి



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: తాడిపత్రిలో ఈనెల 27న తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన యాడికి, పెద్దవడుగూరు మండలాల శ్రేణులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. ఆయా వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించేందుకు బస్సు యాత్ర చేపట్టామన్నారు. మంత్రులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు యాత్రలో పాల్గొంటారన్నారు. తాడిపత్రిలో ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ హరినాథరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, తూట్రాళ్ల పల్లె, లక్ష్ముంపల్లె సర్పంచులు సంజీవరాయుడు, పద్మనాభరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మ నందరెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, రామ్మోహన్, కోనా వెంకటశివారెడ్డి, గుడిపాడు వెంకటరామిరెడ్డి, రాముడు, చలమారెడ్డి, భాస్కర్ రెడ్డి, సాంబ శివుడు, పుప్పాల దేవేంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: ఈనెల 27న పట్టణంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన గురువారం పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. బస్సుయాత్రను వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

జేసీ ప్రభాకర్‌రెడ్డి అరాచకాలను ఎండగట్టండి

పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి అరాచకాలను ఎండగట్టాలని ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పట్టణంలో ఇప్పటికి రెండు సార్లు డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పూడ్చి ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారన్నారు. తాగునీటి కోసం దాదాపు రూ.67 కోట్లు అమృత్ నిధులు తెస్తే పనులు చేయనీయకుండా అడ్డుపడుతున్నాడన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే డ్రైనేజీ సమస్యల సృష్టి



మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: రాజకీయ లబ్ధి కోసమే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పట్టణంలో డ్రైనేజీ సమస్యలు సృష్టిస్తున్నారని కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. యల్లనూరు రోడ్డులో వున్న బిందెల కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ని పూడ్చివేశారు. గురువారం ఆయన సంఘటనా స్థలానికి చేరుకొని మ్యాన్‌హోల్‌ను క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. పట్టణంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఆయనే సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత డబ్బుతో పట్టణంలోని అన్ని డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను క్లీన్ చేయించి సమస్యల పరిష్కరిస్తుంటే కోర్టులకు పోయి స్టేలు తెస్తూ పనులను అడ్డుకుంటున్నారన్నాడు. డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా జేసీకి పట్టడం లేదన్నారు ఇదేనా నీ సేవ్ తాడిపత్రి అంటే అంటూ ఎద్దేవా చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానాలు చేసినా ఆమోదం పొందని పరిస్థితి ఉందన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్లు, అధికారులను బెదిరిస్తూ తాడిపత్రి మున్సిపాలిటీని పూర్తిగా భ్రష్టుపట్టించాడన్నారు. అమృత్ పథకం కింద ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బాధ్యతగా దాదాపు రూ.50 కోట్లు నిధులు తెచ్చినా పనులు జరగకుండా అడ్డుకుంటున్నాడన్నాడు. పట్టణాభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డుపడటం ప్రజాసామ్యంలో మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు.

వైఎస్సార్‌సీపీ నేత ఔదార్యం



మట్టిరోడ్డును పరిశీలిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: సొంత డబ్బుతో మట్టి రోడ్డు వేయించి ఔదర్యాన్ని చాటుకున్నాడు వైఎస్సార్‌సీపీ నేత హీరాపురం ఫయాజ్‌బాషా. 2వ వార్డు ప్రజలు బైపాస్ రోడ్డులోకి వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. సమస్యను ప్రజలు ఫయాజ్‌బాషా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన గురువారం సొంత డబ్బుతో మట్టి రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. దీంతో వార్డు ప్రజలు ఫయాజ్‌బాషాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతుల అభివృద్ధికి కృషి

గార్లదిన్నె: రైతుల అభివృద్ధే ధ్యేయంగా జంబులదిన్నె సొసైటీ పని చేస్తోందని చైర్మన్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఘర్ ఘర్ కేసీసీ అభియాన్ పథకంపై అవగాహన కల్పించారు. సుధాకర్ రెడ్డి రైతుల అభివృద్ధికి కోసం అభియాన్ పథకం ప్రవేశపెట్టారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ డైరెక్టర్లు వెంకట శివారెడ్డి, ఈశ్వరయ్య, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ సునీత, సూపర్‌వైజర్ కంబగిరి, సీఈఓ సదాశివా పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొల్లవానిపల్లికి చెందిన సువర్ణ అనే మహిళ గురువారం ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన సువర్ణ కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఫలితం లేకపోయింది. తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల అనంతపురం రెఫర్ చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సూచించారు. గురువారం గుండాల గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ చెక్ చేయించుకున్న ఎమ్మెల్యే వైవీఆర్ గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి వారి ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. డాక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, సిబ్బంది వినయ్, సుధాకర్, రబిక, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వహణలో ఆదర్శం

పుట్లూరు: అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన పుట్లూరు ఆదర్శ పాఠశాలకు జిల్లా ఉత్తమ అటల్ టింకరింగ్ ల్యాబ్ మెమెంటో లభించింది. గురువారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అటల్ టింకరింగ్ ల్యాబ్ నోడల్ టీచర్స్ కాన్ఫరెన్స్‌లో నోడల్ టీచర్ అరుణ్ జిల్లా అధికారులతో కలిసి మెమెంటో అందుకున్నారు.

క్రీడాస్ఫూర్తి చాటండి

గుంతకల్లు: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చాటాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక రైల్వే క్రీడామైదానంలో అండర్–16 బాలికల క్రికెట్ పోటీల్లో భాగంగా గుంతకల్లు ఆర్డీటీ కోచింగ్ క్యాంపు, కళ్యాణదుర్గం జట్ల మధ్య 20 ఓవర్ల మ్యాచ్ నిర్వహించారు. ఇండియన్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్.యశోద మ్యాచ్‌ను ప్రారంభించారు. తొలుత బ్యాటింగ్ చేసిన కళ్యాణదుర్గం జట్టు 15 ఓవర్లు 78 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంతకల్లు జట్టు 19 ఓవర్లలో 79 పరుగులు చేసి విజయం సాధించింది. ఆర్‌డీటీ కోచ్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే 'టెస్ట్‌బ్లేర్ 2023'

తాడిపత్రిటౌన్: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలికితీసేందుకే టెస్ట్ బ్లేర్ 2023 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. పట్టణ పరిధిలోని టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సీఈసీ విభాగంలో టెస్ట్‌బ్లేర్ 2023 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఈవీ సుబ్బారెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



కుళ్లాయప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ నేత కుళ్లాయప్ప కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భరోసా ఇచ్చారు. కుళ్లాయప్ప (48) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి కుళ్లాయప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులు ఓబులపతి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ సేవలు మరువలేనివి

నార్పల: ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. లక్ష్మీనరసింహ పదోన్నతి పొంది ఎంపీడీఓగా కుందుర్పి మండలానికి వెళ్లడంతో గురువారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, తహసీల్దార్ హరికుమార్, ఎంపీడీఓ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.